

సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,2 అక్టోబర్ 2025

8 పేజీలు


## సూపర్ సిక్స్

# సూపర్ సక్సెస్

- -తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- -ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన మంత్రి కందుల దుర్గేష్
- -మంత్రి కందుల దుర్గేష్ ఆప్యాయ పలకరింపుకు ఫిదా అయిన లబ్ధిదారులు
- -ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవాత్మక మార్పు అని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందలదుర్గేష్‌అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో స్వయంగాపాల్గొన్న మంత్రి కందులదుర్గేష్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో 35 వేల మందికి రూ. 15.31కోట్ల విలువైన పెన్షన్లను అందిస్తున్నామని వెల్లడించారు. నిడదవోలు పట్టణంవ్యాప్తంగా 4224మందికి రూ. 1 కోటి 89లక్షల 19 వేల 500ల విలువైన పెన్షన్లను ప్రతి నెలా ఇవ్వడం జరుగుతుందన్నారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం

- తరువాయి 2లో..

## రాజమండ్రి - తిరుపతి మధ్య

# నూతన విమాన సర్వీసు ప్రారంభం

-వర్చువల్ ద్వారా న్యూ ఢిల్లీ ప్రారంభించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి

-మాధురపూడిలో జెండా ఊపి తొలి సర్వీస్ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** బుధవారం రాజమండ్రి–తిరుపతిమధ్యనూతన విమాన సర్వీసును ఢిల్లీ నుంచి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి లు వర్చువల్‌గా ప్రారంభించారు. అలయన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు (మంగళ, గురు,శని వారాలు)రాజమండ్రి నుండి తిరుపతి మధ్య ఈ విమాన సర్వీసులు నడవనున్నాయనీ తెలిపారు. ఉదయం 7:40 గంటలకు తిరుపతిలో బయలుదేరి 9.25 గంటలకు రాజమండ్రి చేరుకుని.. ఉదయం 9.50 గంటలకు రాజమండ్రిలో బయలు దేరి ఉదయం 11.20గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ విమాన సర్వీసు ప్రారంభంతో రాజమండ్రి తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. డిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుంచి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ అర్బన్, రాజానగరం ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బల రామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర పౌర



విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. “నవరాత్రుల సందర్భంగా రాజమండ్రి నుంచి తిరుపతికి విమానసర్వీసుప్రారంభించడం ఆనందం గా ఉంది. ఇది రాజమండ్రి వాసులకు ఓ మంచి కానుక. గతంలో కూడా రాజమండ్రి విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేకచర్యలుచేపట్టామన్నారు. ఢిల్లీ, ముంబైకి కూడా విమాన సర్వీసులు గతంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడుఅవి దేశం లోనే అత్యధిక డిమాండ్ ఉన్న ఎయిర్ సర్వీసులుగా నిలిచాయన్నారు. అవిఇప్పుడు ఫుల్ అక్యూపన్సీ నడుస్తున్నాయన్నారు. రాజమండ్రి ఎయిర్పోర్ట్‌కు ఎంత సామర్థ్యం

- తరువాయి 2లో..

## పెద్దమల్లాపురం కేంద్రంగా

# నూతన ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రతిపాడు, తుని నియోజకవర్గంలో గల గిరిజన గ్రామాలతో పెద్ద మల్లాపురం కేంద్రంగా నూతన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ను ఏర్పాటు చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు అయన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, కేంద్ర గిరిజన వ్యవహారాలశాఖ మంత్రి జువల్ ఓరంకు లేఖలు రాశారు. ప్రత్తిపాడు

- తరువాయి 2లో..





## జిఎస్టీ తగ్గింపుతో

# పేదవారికి ఆర్థిక లబ్ధి

### ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాల వస్తువులపై జీఎస్టీ భారీ తగ్గింపులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం జరిగిందని రంప చోడవరం శాసన సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో బుధవారం మహిళా సంఘాలు, వర్తక సంఘాల సభ్యులతో ‘సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్’ సంస్కరణలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు సమావేశానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు, వస్తువులు విక్రయించే వారికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పథకంద్వారా భారీగా రేట్లు తగ్గించడం జరిగిందన్నారు. జీఎస్టీ లేకుండా ఔషధాలు విక్రయించవచ్చునన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు వివిధ వస్తువులపై రేట్లు తగ్గించే విధంగా ప్రతి పౌరుడు తెలుసుకునే విధంగా అవగాహన కల్పించాల న్నారు. నిత్యావసరవస్తువులపై జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయం చేసుకునే పరికరాలపై జీఎస్టీభారీగాతగ్గింపులు జరిగాయ న్నారు. ఏజెన్సీలో ప్రతి పేదవారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా

- తరువాయి 2లో..

## అభాగ్యులకు అండ

# “ఎన్టీర్ భరోసా”

### -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** అభాగ్యులకు ఎన్టీర్ భరోసా పెన్షన్‌పథకంఅండగా నిలుస్తుందని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 47వ డివిజన్‌లో ఈ రోజు ఉదయం ఆయన అర్హులకు ‘ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభాగ్యులకు ఆర్థిక భద్రత ఇవ్వడమే తమ కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను ద్వారా వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులకు సహకారం అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా, సురక్షితత కల్పించడం తమ బాధ్యతన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ

- తరువాయి 2లో..

# పార్టీకి, ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందించాలి





**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని, అయితే బాధ్యతాయుతంగా సేవలందించాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని శిరీషదేవి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, దేవస్థానాల చైర్మన్, పాలక మండలి సభ్యులకు ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో సేవలందించిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. అలాగే నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్ – చింతూరు, పెంటపాటి అనంతమోహన్ – రంపచోడవరం, పల్లాల వెంకటరెడ్డి – గంగవరం, గోళ్ళ చంటిబాబు – దేవీపట్నం, గురుకు శేషు కుమార్ – మారేడుమిల్లి లను ఘనంగా సత్కరించారు. అలాగే రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రాష్ట్ర పరిశ్రమలు, మౌళిక వసతులు డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీతకు సన్మానం చేశారు. అలాగే సీతపల్లి గడి బాపనమ్మ తల్లి దేవస్థానం చైర్మన్, దేవీపట్నం పోచమ్మ తల్లి దేవస్థానం చైర్మన్, డైరెక్టర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో రెండు కార్పొరేషన్‌లకు డైరెక్టర్‌లు, ఎస్టీ కమిషన్‌లో డైరెక్టర్ స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించినవారు విశేష సేవలు అందిస్తూ పార్టీకి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేదవారికి ఆర్థిక లబ్ధి

మొదటిపేజి తరువాయి

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వస్తువులపై జిఎస్టీ సేవింగ్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జీఎస్టీలో నాలుగు రకాల స్లాబులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ రకాల వస్తువుల రేట్లు జీఎస్టీ ద్వారా చాలావరకు తగ్గాయని ఆయన అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సూపర్ జీఎస్టీ తగ్గింపుపై కొన్ని వస్తువులపై ప్రాజెక్ట్ అధికారి వివరించడం జరిగింది. వివిధ రకాలైన వస్తువులపై సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. వివిధ రకాల వస్తువులపై జిఎస్టీ తగ్గింపులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఐటిడిఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, వర్తకులతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి వివిధ రకాల వస్తువుల జీఎస్టీ తగ్గింపుపై మాట్లాడడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ సెంటర్లో మెడికల్ షాపు యజమాని మురళిని సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ రాకముందు ఔషధాలు రేట్లు, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వచ్చిన తర్వాత ఔషధాలు రేట్లుపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం జీఎస్టీకి సంబంధించిన కరపత్రాలను శాసన సభ్యులు, ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ యువజన అధ్యక్షులు మఠం విజయభాస్కర్, జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ పద్మజ, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వి.నూకరాజు, బిజెపి నాయకురాలు స్వప్న కుమారి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీనివాస యాదవ్, మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి, పార్టీ నాయకులు పెంటపాటి అనంత మోహన్, పాము అర్జునుడు, మాగాపు బాబూరావు, కె.రాంబాబు, లక్ష్మి, చవలం బాపిరాజు, వెంకన్న, అడబాల బాపిరాజు, ఏజెన్సీ జీఎస్టీ అధికారి పి.శ్రీనివాస్, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజమండ్రి - తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసు ప్రారంభం

మొదటిపేజి తరువాయి

ఉందోఇటువంటివాటివల్ల తెలుస్తోంద ్న్నారు. ఉభయ గోదావరి జిల్లా వాసులందరికీ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి నుండి ఆధ్యాత్మిక రాజధాని తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఒక కానుక గా ఆయన అభివర్ణించారు. రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన టికెట్లు మొదలు పెట్టగానే వెంటనే టికెట్లు అన్నీ బుక్ అయిపోయాయి. డిమాండ్ ఉన్న మార్గాల్లో టికెట్లు రేట్లు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజమండ్రి నుంచి తిరుపతి వరకు నడిచే విమాన సర్వీసులో మూడు నెలలపాటు మొదటి 35 సీట్లు 1999 రూపాయలు , తర్వాత 35 సీట్లు 4000 రూపాయలకే అందించడం జరుగు తుందన్నారు. రాజమండ్రి ఎయిర్పోర్టులో 2వ టెర్మినల్ కూడా నూతనంగా నిర్మిస్తున్నాం , పనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమండ్రి నుంచి షిరిడి గోవా అహ్మదాబాద్ వారణాసి ఇతర ప్రాంతాలకు కూడా ఎయిర్ సర్వీసులు ప్రారంభించాలని ప్రజా ప్రతినిధులు ప్రజలు కోరుకుంటున్న నేపథ్యంలో వాటిని కూడా ప్రారంభించ డానికి ప్రయత్నం చేస్తాం అని హామీ ఇచ్చారు. బెంగళూరుకు ఇప్పటికే ఒక ఎయిర్ సర్వీసు నడుస్తోందనీ, వీటికి అదనంగా వేరొక సర్వీస్ ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం అని తెలియ చేశారు. రాజమండ్రి నుంచి ఏ ప్రాంతానికి విమాన సర్వీసులు మొదలుపెట్టిన 100 శాతం ఆక్యుపెన్సితో నడుస్తున్నాయనీ, ఇది చాలా సంతోషించ తగ్గ పరిణామం అన్నారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రాజమండ్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. “ అని అన్నారు.

రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ...” రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు.. రాజమండ్రి ప్రాంత వాసుల చిరకాల కోరిక. ఆ కోరికను కార్యరూపం దాల్చేలా చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి కి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపినట్టు రాజమండ్రి నుంచి తిరుపతికి వెళ్లే విమానంలో మొదటి మూడు నెలలపాటు మొదటి 35 మందికి రూ.1999 లకు, తరువాత 35 మందికి రూ.4000 లకు విమాన సర్వీసు అందించడం చాలా మందికి ఉపయోగం పడుతుందని తెలిపారు. విమాన చార్జీలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఏ దేశమైనా రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే కనెక్టివిటీ అనేది చాలా ముఖ్యం అందులోనూ ఎయిర్ కనెక్టివిటీ ఎంతో ముఖ్యం అన్నారు. అనంతరం రాజమండ్రి నుంచి తిరుపతికు బయలు దేరిన విమాన సర్వీసును జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ,రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ కె.యన్. శ్రీకాంత్, అలయన్స్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్

మొదటిపేజి తరువాయి

చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నాకూడా, గత ప్రభుత్వం ఖజానా ఖాళీచేసి వెళ్లిన ప్పటికీ కూడా ప్రజలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా సామాజిక పెన్షన్లను పెంచామని మంత్రి కందుల దుర్గేష్ గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పుకళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకిచ్చే రూ.3,000 పెన్షన్‌ను రూ.4,000 చేసామన్నారు. దివ్యాంగులకు రూ.6000, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేయించుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ రోగులకు రూ.10,000, పూర్తిస్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, అనారోగ్యంతో మంచానపడి లేవలేని స్థితిలో ఉన్నవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇప్పటి వరకు అందిస్తున్న రూ.5వేల పెన్షన్‌ను ఒకేసారి రూ. 15000 కి పెంచి ప్రతినెల 1వ తేదీనే గుమ్మం వద్దకు వెళ్లి ఇస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెల పెన్షన్ బకాయిలు కలిపి జూలైలో రూ. 7,000 పెన్షన్ అందించామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా 20వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. తొలి దశలో రైతన్నల ఖాతాలో 7 వేల రూపాయలు జమ చేశామని గుర్తు చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించామన్నారు. రికార్డ్ సమయంలో పరీక్షలు నిర్వహించి ఇటీవలే ఎంపికైన అభ్యర్థులకు అమరావతిలో అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా అందజేశామన్నారు. దీపం 2 పథకం ద్వారా ఏటా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల బాగోగులపై పెట్టలేదని మంత్రి దుర్గేష్ విమర్శించారు. రూ. 2000 పెన్షన్ ను రూ. 3000 చేసేందుకు ఐదేళ్ల కాలం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం రూ. 3000 పెన్షన్ ను రూ. 4000 చ . ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు పేదలకు ఆర్థికంగా ధీమానిస్తుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

## పెద్దమల్లాపురం కేంద్రంగా నూతన ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

మొదటిపేజి తరువాయి

నియోజకవర్గంలో శంఖవరం, ఏలేశ్వరం రౌతలపూడి మండలాలతో పాటు తుని నియోజకవర్గం కోటనందూరు మండలాల్లో 59 గ్రామాల్లో 95 శాతం గిరిజన కుటుంబాలు ఉన్నాయన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా రంపచోడవరం ఐటిడిఏ ని అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలపడంతో కాకినాడ జిల్లాలో గిరిజనులకు ఐటీడీఏ లేకుండా పోయిందన్నారు. దీంతో కాకినాడ జిల్లాలో ఉన్న సుమారు 1,84,400 మంది గిరిజనులకు పథకాలు అమలు, సౌకర్యాలు కల్పన భారంగా మారిందన్నారు, దీని అధిగమించేందుకు భౌగోళికంగా సౌకర్యంతంగా ఉన్న శంఖవరం మండలం, పెద్ద మల్లాపురం కేంద్రంగా నూతన ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలని కోరారు, నూతన ఐటీడీఏ ఏర్పాటుతో గిరిజన గ్రామాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, పరిపాలనా సౌలభ్యం కోసం తక్షణం నూతన ఐటీడీఏ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

# అభాగ్యులకు అండ “ఎన్టీఆర్ భరోసా”

మొదటిపేజి తరువాయి

మేరకు రూ.1000 పెంచి పెన్షన్లు ఇచ్చిన ఘతన తమ కూటమికే దక్కుతుందన్నారు. అం–తే కానీ వైకాపా వారిలా ఒక చెప్పి మరోటి చేయలేదన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం విషయంలో కూడా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. పేద ప్రజలు ఎవరైనా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే అందుకు అయిన ఖర్చును సిఎంఆర్ఎఫ్ ద్వారా వారికి ఇవ్వడం జరుగుతోందన్నారు. తమ సూపర్ సిక్స్... సూపర్ హిట్ అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని దాదాపుగా అన్నీ అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు సేవ చేయడం తప్పితే... వారి నమ్మకాన్ని వమ్ము చేయడం తమకు రాదన్నారు. ప్రజా సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ అభివృద్ధి ప్రదాత జిఎంసి బాలయోగి సేవలు అజరామరం

**– బాలయోగి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత మైన లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయ కమని, దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన బాలయోగి గారు కోనసీమ ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచిపోయారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం స్వర్గీయ జీఎంసీ బాలయోగి 74వ జయంతి సందర్భంగా కాకినాడ జగన్నాధపురం యానం రోడ్‌లో గల బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని, ఆంధ్ర రాష్ట్రం మరియు కోనసీమ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఆయన చేసిన సేవలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోనసీమ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని, రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, బొడ్డు దేవరాజు, తుమ్మల రమేష్, సీకోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, గొరుసు వెంకట దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, మండపాక దుర్గాప్రసాద్, జాన్ వెస్లీ, తెప్పల రామలింగేశ్వర రావు, పిర్ల లక్ష్మీ ప్రసన్న, సయ్యద్ ఆలీ, పోలిపల్లి జగన్, చింతపల్లి తాతారావు, కోలా ఎల్లారావ్, ఇమాం సాహెబ్, బుజ్జి, పాలెపు రాజు, పాలపు నాగేశ్వరరావు, కొటికలపూడి శ్రీను, కర్రి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి వెండి వస్తువులు బహూకరణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉచ్చిలి కాలువ రేవులో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారికి బుధవారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ఉర్రింకల త్రిమూర్తులు, మీరమ్మ, కుటుంబ సభ్యులు 1 కేజీ 500 గ్రాములు వెండితో చేయించిన ఆభరణాలు అమ్మవారికి అందజేశారు. ఆలయ అర్చకులు ఈ ఆభరణాలన్నిటిని అలంకరించారు. అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.


# ఆగిపోయిన మినీ అంగన్వాడి భవనం, సచివాలయ భవనాన్ని పునరుద్ధించాలి

**– ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో సమస్యల మీద చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ పీవోని బుధవారం కలవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కనితి మధు తెలియజేస్తూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్టి కాలనీ నందు ఉన్నటువంటి నిర్మాణ దశలోనే ఆగి ఉన్న అంగనవాడి భవనం గత కొన్ని సంవత్సరాలు క్రితం లక్ష్మీపురం పంచాయతీ గ్రామంలో ఎన్‌ఆర్‌ఇజీఎస్ నిధుల నుండి రెండు అంగన్వాడి భవనాలు మంజూరు అయ్యాయని, అందులో లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి అంగన్వాడి భవనం పూర్తి నిర్మాణం జరిగిందని, మరి ఎస్టీ కాలనీలో ఉన్నటువంటి మినీ అంగన్వాడి భవనం ఎందుకు నిర్మాణానికి నోచుకోలేదు పూర్తి సమగ్ర దర్యాప్తు చేసి తిరిగి మరలా పునరుద్ధించాలని, సుమారు పది సంవత్సరాల నుంచి అంగనవాడి భవనం లేక అంగన్‌వాడి టీచర్ వారి గృహమునందే పిల్లలకి పాఠాలు చెబుతూ గడుపుతున్నారని, భవనం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని చింతూరు పిఓకి మధు తెలియజేశారు. మరియు అలాగే లక్ష్మీపురం సచివాలయ భవనం గత ప్రభుత్వంలో మంజూరుకు నోచుకుందని కానీ అది కూడా నిర్మాణ దశలోనే ఆగిపోయి ఉన్నదని, లక్ష్మీపురం పంచాయతీలో ఉన్నటువంటి పంచాయతీ భవనంలో ప్రభుత్వ కార్యా కలాపాలు నడుస్తున్నాయని, భవనం చాలా చిన్నదిగా ఉండటం వల్ల పంచాయతీ ప్రజలకు ఇబ్బంది జరుగుతున్నదని, రెండు పంచాయతీలు రాంగోపాల్‌పురం, లక్ష్మీపురం సుమారు 17 గ్రామల ప్రజలకు చిన్న పంచాయతీ భవనం సరిపోక ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఆగిపోయి ఉన్న భవనాన్ని తిరిగి నిర్మించాలని కోరడం జరిగింది.

సమస్యలు విన్న పిఓ స్పందించి మీ సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ మండల నాయకులు పుట్టి రమేష్ బాబు, కొరాసా భద్రమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.








# పౌష్టిక విలువలు గల ఆహారం తీసుకోవాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పౌష్టిక విలువల గల ఆహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారని హెల్త్ సూపర్వైజర్ విజయ భాను అన్నారు. బుధవారం వాడపల్లి గ్రామంలో నిర్వహించిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో ఆత్రేయపురం వైద్య సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని, క్యాన్సర్ వంటి వ్యాధులు బారిన పడకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నీ కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోచిరాజు బాబురావు, పీహెచ్ఎన్ నాగమణి, ఏఎన్ఎం నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ మూర్తి, ఆశాలు అంకితల్లి, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.




సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఎన్‌సిఆర్‌బి రిపోర్ట్స్‌తో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు

**- ఇప్పటికైనా నిజం చెప్పు పవన్**
**- ఎన్నికల్లో లబ్ధి కోసమే ఆనాడు అసత్యాల ప్రచారం**
**- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేసారు. గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 30 వేల మందికిపైగా యువతులు మిస్ అయ్యారంటూ పవన్ కళ్యాణ్ అసత్యాలను ఎన్నికల అస్త్రంగా వినియోగించుకున్నారని మండిపడ్డారు. తాజాగా నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) విడుదల చేసిన 2023 వార్షిక నివేదికను పరిశీలిస్తే ఆనాడు పవన్ కళ్యాణ్ చేసినవన్నీ నిరాధార ఆరోపణలే అంటూ కొట్టిపడేసారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు. 2023లో ఆనాటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జాతీయ స్థాయిలో జరిగిన నేరాలతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గినట్టు ఎన్‌సిఆర్‌బి నివేదిక స్పష్టం చేస్తుందని వివరించారు. మిస్సింగ్ కేసుల విషయంలో పోలీస్ శాఖకు అందిన ఫిర్యాదులో 91.6 శాతం ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్లు దాఖలు చేసి దేశంలో ఏపిలో మూడవ స్థానంలో నిలబెట్టిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కిందని గుర్తు చేసారు నాగమణి. మిస్ అయిన యువతుల వ్యవహారంలో 86 శాతం మందిని గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన విషయం ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ గ్రహించాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తించిన బాధితుల శాతం 54 మాత్రమే ఉందని తెలిపారు. లేని లిక్కర్ కేసులో రాజంపేట ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కక్ష రాజకీయాలకు చంద్రబాబు సర్కార్ తెరలేపిందన్నారు. నిజాన్ని దాచిపెట్టడం ఎవరి వల్లా కాదని మిథున్ రెడ్డి బెయిల్ రుజువు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు కాపాడి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తారని అధికారాన్ని కట్టబెడితే కక్ష రాజకీయాలకు పాల్పడటం చంద్రబాబు మానుకోవాలని హితువు పలికారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నీటి వాటాల విషయంలో చంద్రబాబు ఉదాసీన వైఖరితో కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన వ్యవహారమే తాజాగా మరోసారి కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ మరో ఐదు మీటర్ల మేర ఎత్తు పెంచుతుందని తెలిపారు. అప్పుడు ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇలా జరగడం ప్రజలు గమనించాలన్నారు. కేంద్రంతో భాగస్వామిగా చంద్రబాబు ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే ప్రక్రియను అడ్డుకోకపోతే శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆయకట్టులో ఉన్న పంట భూములు బీడువారుతాయని జమ్మలమడక నాగమణి తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతిరావు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్న కూడా ప్రతి నెల ఒకటో తారీఖుని పెన్షన్ పంపిణీ చేస్తూ వృద్ధులకు, వితంతువులు, వికలాంగుల కళ్ళలో ఆనందంగా ఉండటం చూస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తూ సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపినారు. అలాగే అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్‌పై పెట్టి 16,000 మందికి ఒకేసారి నియామక పత్రాలు అందించడం దేశంలోనే ప్రప్రథమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల ఇన్చార్జి బాచినేని శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న, యూనిట్ ఇన్చార్జి పాలడుగు నవీన్, బూత్ ఇన్చార్జిలు పాటి దామోదర్‌రావు, రాసాల నాగేంద్రబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు



**- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్**
**- చెన్నంపేట, గంగారంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎటపాక పంచాయతీలోని చెన్నంపేట, గంగారం గ్రామాల్లో బుధవారం ఉదయాన్నే ఇంటింటికి తిరుగుతూ అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతన్నల సంక్షేమం కోసం భరోసా కల్పిస్తూ అన్నదాత పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రతిఒక్కరి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని, రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దాంతో కూటమి ప్రభుత్వాన్ని తామంతా ఆశీర్వదించాలని మువ్వా శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, వీఆర్వో రామ్మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, సర్వేయర్ పసుపులేటి రాంబాబు, అనుగోజు మురళి, తుర్రం సూర్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాజప్ప జన్మదిన వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎమ్మెల్యే, మాజీ హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప జన్మదిన వేడుకలు బుధవారం సామర్లకోట రోడ్డులో ఉన్న జెడ్ బ్రిడ్జి దగ్గర రాజప్ప అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ హాజరై కేక్ కోశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మృదుస్వభావి, తొలినాళ్ల నుండి టీడీపీలో ఎంతో క్రమశిక్షణ గల నాయకుడిగా రాజప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. అందువల్ల ఆయనకు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడమే కాక ఎంతో మంచితనంగా ఉన్నారన్నారు. రాజప్ప మాదిరిగానే ఇతరులు అతనిని ఆదర్శంగా తీసుకుని గుర్తింపు తెచ్చుకోవాలని రాజశేఖర్ అభిలాషించారు. కార్యకర్తలతో కలిసిపోయి వారి బాగోగులు పట్టించుకోవడం వల్లనే ఆయనకు పెద్దాపురం నియోజక ప్రజలు మూడుసార్లు వరుసగా పట్టం కట్టారని రాజశేఖర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజప్ప అభిమానులు సున్నంబట్టి రాము, కె.శ్రీనివాసరాజు, జి.అనుదీప్ కృష్ణ, ఎన్.అవినాష్, పోలీస్ శ్రీను, హనుమంతు రాజు, చౌదరి, బంగారు రాజు, దివాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడ హాజరైన వారందరికీ కేకులు పంచి రాజప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకన్న భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**- చైర్మన్ ముదునూరి వెంకటరాజు**
**- నిత్య అన్నదాన పథకానికి విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు అన్నారు. బుధవారం దేవాదాయ శాఖ డిఈ ఉదయ్ కుమార్‌తో కలిసి ఆలయ పరిసరాలలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించారు. నిత్య అన్నదాన పథకానికి రాజమండ్రి రూరల్, తొర్రేడుకు చెందిన బొప్పన వెంకట ప్రణవ్, వారి కుటుంబ సభ్యులు రూ.70,116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు సూపరెంటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## బాలకనకదుర్గమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

**- గాడేపల్లి ప్రసాద్ శర్మ**
**- మూడు వేల మంది భక్తులకు దాతల సహకారంతో మహా అన్న సంతర్పణ**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కోరినవారికి కోరికలు తీర్చే బాలా కనకదుర్గమ్మ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఆలయ ప్రధాన అర్చకులు గాడేపల్లి ప్రసాద్ శర్మ అన్నారు. స్థానిక సర్పవరం గ్రామం శివారు పనసపాడు గ్రామపంచాయతీ దగ్గరలో ఉన్న శ్రీ బాలా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద దేవినవరాత్రులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయం వద్ద సుమారు 3000 మంది భక్తులకు దాతల సహకారంతో మహా అన్న సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎంతో ఘనమైన కీర్తి ఉన్న బాలా కనకదుర్గమ్మ వారు ఇక్కడ కొలువై ఉన్నారని, అడిగిన వారికి కోరికలు తీర్చే అమ్మలగన్న అమ్మ బాలా కనకదుర్గమ్మ అని అన్నారు. ప్రతిరోజు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఘంటసాల సతీష్, కర్రీ గొల్లం రాజు, ఈత నానాజీ, గొల్లబ్బాయి చౌదరి, వీరన్న దొర, చింతా ప్రసన్నకుమార్, గంపల నీలవేణి, కుక్కల వేణి, వీరబాబు నాగిశెట్టి, వీర వెంకట అప్పాజీ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దీపావళి విక్రయదారులు నిబంధనలు పాటించాలి









## పోలీసు శాఖ హెచ్చరికలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగకు ప్రమాదకర పటాకుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలను నిబంధనలు పాటిస్తూ వ్యాపారులు వ్యాపార నిర్వహణ చేపట్టాలని... ప్రమాదాలు నిరోధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరికలు జారీచేస్తూ బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేసారు.కాకినాడ జిల్లాలో పటాకులను చట్టవిరుద్ధంగా లేదా తప్పుగా నిర్వహించడంవల్ల గతంలో కొన్ని ప్రమాదకర ఘటనలు చోటుచేసుకు న్నాయి. ముఖ్యంగా దీపావళి సమయంలో ఇటువంటి ఘటనలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రాష్ట్రంలో కూడా కొన్ని ఘోరమైన పేలుడు సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో 2025 దీపావళి పండుగను ప్రమాదాలరహిత పండుగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీబిందు మాధవ్ ఐపిఎస్ గట్టిగా కృషిచేపట్టారు.దీనిలో భాగంగా డిఎస్పిలు, సిఐలు మరియు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు తగిన చర్యలు తీసుకోవాలని, కింది సూచనలు ఖచ్చితంగా అమలు చేయాలని కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందు మాధవ్ ఐపిఎస్ ఆదేశాలు ఇవ్వడం జరిగినది:

**తప్పనిసరిగా మౌలిక తనిఖీలు**

●లైసెన్సు పొందిన పటాకుల తయారీ యూనిట్లను పర్యవేక్షించాలి.

●లైసెన్సులోపేర్కొన్న నిబంధనలు పాటించబడ్డాయా లేదా ధృవీ కరించాలి. ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

●ఈయూనిట్లు మానవనివాస ప్రాంతాలకు దూరంగా ఉండేలా చూడాలి.

**తనిఖీ సమయంలో పరిగణించాల్సిన ముఖ్యాంశాలు:**

1.ప్రాంగణం చుట్టూ మరియు లోపల కనీసం 9 మీటర్ల విస్తీర్ణం ఖాళీగా ఉండాలి. 2.నిర్మాణం పూర్తిగా అగ్ని నిరోధకమైనది (2 గంటల ఫైర్ రెసిస్టెంట్) అయి ఉండాలి.

3.తలుపులు బయటకు తెరచే విధంగా ఉండాలి. కనీస వెడల్పు 100 సెం.మీ. మరియు ఎత్తు 200 సెం.మీ. ఉండాలి.

4.ఆటోమేటిక్ వెంటిలేషన్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండాలి.

5.18 సంవత్సరాలలోపు పిల్లలు మరియు మహిళలు ఫ్యాక్టరీలో పనిచేయకూడదు. 6.ఉద్యోగులకు ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్ శిక్షణ ఉండాలి. 7.4 నెంబర్ల 5 కిలోల డ్రై పవడర్ ఎక్స్‌టింగ్విషర్స్, 5 ట్రక్కుల ఇసుక తప్పనిసరిగా ఉండాలి.

8.నీరు మరియు ఇసుక సరిపడుగా అందుబాటులో ఉండాలి.

9.ప్రాంగణంలో ఎటువంటి మంటలు ,వెలుగు దీపాలు , ఉండరాదు. 10.విద్యుత్ వ్యవస్థలు బహిరంగంగా కాకుండా, పూర్తిగా ఇన్సులేట్ చేయబడాలి.

11.వ్యర్థ పదార్థాలను వెంటనే తీసివేసి, శుభ్రత పాటించాలి.

12.పటాకుల తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి. 13.అనధికార వ్యక్తులను ప్రాంగణంలోకి అనుమతించరాదు.

14.ఫైర్ అలారం సిస్టమ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

15.ప్రాంగణం లోపల లేదా చుట్టుపక్కల పటాకులు కాల్చకూడదు.

16.పూర్తిగా అమర్చిన ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి.

17.పటాకులను పోలీసుల దృష్టికి మరుగున పడేందుకు కొందరు అక్రమంగా నివాస ప్రాంతాలలో నిల్వ చేస్తున్నారు. ఇలాంటి దాచిన నిల్వలను గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

18.స్వాధీనం చేసుకున్న పటాకులను పోలీస్ స్టేషన్‌లో కాకుండా, లైసెన్సు ఉన్న మాగజైన్లలో భద్రపరచాలి.

19.ప్రమాదకర అగ్నిప్రమాదాలకు సాధారణంగా గల కారణాలు:

●మెరుపులు●గాజు లేదా లెన్స్ ద్వారా సూర్యరశ్ములు చేరి మంటలవడం

●అస్థిరమైన పేలుడు పదార్థాలు, కిరోసిన్ దీపాలు, గ్యాస్,

●విద్యుత్ షార్ట్ సర్క్యూట్●స్టౌవ్‌లు అజాగ్రత్తగా వాడడం

●నిర్లక్ష్య ధూమపానం●రసాయనాల చెత్త నిల్వ

**అదనపు సూచనలు:**

●ఈ లైసెన్సుదారుల ప్రాంగణాలను రెవిన్యూ, ఫైర్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించాలి.

●అనధికార / చట్టవిరుద్ధంగా పటాకుల కార్యకలాపాలు నిర్వహిస్తే, తీవ్ర చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

●ఈ మార్గదర్శకాల్లో ఏవైనా ఉల్లంఘనలు జరిగితే, సంబంధిత పోలీస్ సిబ్బంది, అధికారులపై శిక్షాత్మక చర్యలు తీసుకుంటారు.

●సంబంధిత డిఎస్పిలు ఈ సూచనలు అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలి. ●లైసెన్సు లేకుండా దీపావళి మందుగుండు సామాను నిల్వ/రవాణా/విక్రయం చేస్తే తీవ్రంగా స్పందించి ,చట్టపర చర్యలు చేపట్టాలి. ●చట్టబద్ధంగా లైసెన్సు పొందకుండా నిర్వహించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

● పోలీసు స్టేషన్ లెవెల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలి.

●ఈ కమిటీలలో తహశీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్ తప్పనిసరిగా ఉండాలి.

●గ్రామస్థాయిలోవిలేజ్ రెవిన్యూ ఆఫీసర్, గ్రామ మాహితీ సేకరణ కారులులతో సమన్వయం చేసుకోవాలి.

● అక్రమంగా నిల్వచేసే ప్రదేశాలపై నిఘా ఉంచాలి.

●ఇంటెలిజెన్స్ సేకరించి సడెన్ రైడ్స్ నిర్వహించాలి.

●పటాకుల నిల్వలు నివాస ప్రాంతాలు, గోదాములు, షెడ్లు మొదలైన వాటిలో ఉండవచ్చునని భావించి బలమైన పర్యవేక్షణ చేయాలి.

● ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లైసెన్సుదారుల జాబితా పూర్తిగా పరిశీలించాలి. ●ఇప్పటికే ఎన్ని లైసెన్సులు జారీ అయ్యాయో విభాగాల వారీగా నమోదు చేయాలి.

●తాత్కాలిక లైసెన్సులు (ఎల్ ఇ-5), శాశ్వత లైసెన్సులు (ఎల్ ఇ-1 to ఎల్ ఇ-4) వేర్వేరు జాబితాలు తయారు చేయాలి.

● లైసెన్సుదారులు ఉన్న స్థలాలను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలి.

●లైసెన్సు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే దానిపై ప్రమాద నివారణ దృష్టితో పూర్తి తనిఖీ చేయాలి.

● ప్రజల నుంచి సమాచారం పొందేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేయాలి. ●పౌరుల సహకారం ద్వారా అక్రమ నిల్వలపై సమాచారం సేకరించి వెంటనే స్పందించాలి.

● సంబంధిత శాఖలతో సమన్వయంతో నిఘా కొనసాగించాలి.

●రెవిన్యూ, ఫైర్, ఎలక్ట్రికల్ శాఖలతో కలిసి ఇన్స్పెక్షన్లు చేయాలి.

● పట్టుబడిన పటాకులను పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో భద్రపరచరాదు.

●అవి లైసెన్సు ఉన్న మాగజైన్లకు తాత్కాలికంగా తరలించాలి.

● ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పట్టుదలతో వ్యవహరించాలి.

●పోలీస్ అధికారుల సిబ్బందికి బాధ్యతలు కేటాయించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.జిల్లా పోలీస్ శాఖ ప్రజలను కోరుతుంది.దీపావళి పండుగను సురక్షితంగా,బాధ్యతాయుతంగాజరుపుకోవాలి. ప్రమాదాలను నివారించేందుకుపై సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రమాద రహిత దీపావళే లక్ష్యంగా జిల్లాపోలీసుశాఖ ఈఆదేశాలుజారీ చేడమైనది.

# సూపర్ బజార్ ముగ్గురు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సూపర్ బజార్లో ఖాళీ అయిన ముగ్గురు డైరెక్టర్ పోస్టులకు ఎంపిక జరిగింది. కాకినాడ సూపర్ బజార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం బుధవారం జరిగింది. మూడేళ్ల పాటు కాలవ్యవధిలో డైరెక్టర్లుగా ఏబీవీటీ నమశ్శివాయ, జి.సుబ్రహ్మణ్యం చౌదరి, మల్లిపూడి శివరాం కృష్ణ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయగా మల్లిపూడి సూపర్ బజార్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ మాట్లా డుతూ సంస్థ వ్యవస్థాపకులు ఎస్ఆర్ఎంటి యాజమాన్యానికి,ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)లకు వారి పేరు నిలిపే విధంగా సంస్థను లాభాల బాటలో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు.

కాకినాడ నగర వినియో గదారుల అభిమానం చూరగొనేటట్లుగా అందరూ కలిసి పనిచేయాలని ఆదినారా యణ సూచించారు. ఈ సమావేశంలో సీఈవో వి.శివాజీ గణేష్, ఎన్నికల అధికారి ఆర్.ఎస్. సుధాకర్ రావు, ఇంకా డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, ముమ్మిడి పవన్ కుమార్, డీ.వీ.డీ. ప్రసాద్, బి.బాలకృష్ణ, డి.వి. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన




సూర్య
త్రాగునీరు కలుషితం

**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** త్రాగునీరు కలుషితం ,పట్టించుకోని అధికారులు అని సూర్య తెలుగు దినపత్రికలో వచ్చిన కథనానికి బుధవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి మరమత్తులు చేపట్టారు. మండలంలోని వాకతిప్పలో ఉన్న నాగులపల్లి ఏరియా మరియు పరిసర గ్రామాల రక్షిత మంచినీటి పథకం నుండి వస్తున్న ప్రధాన పైప్‌లైన్ వద్ద పైప్ లీకేజీ వాళ్ళ మురికి నీరు వస్తుందని సూర్య తెలుగు దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ యంత్రాంగం, మరమత్తులు చేపట్టింది.

## రావులపాలెంలో

## రూ.4.73 కోట్లు పింఛను సొమ్ము పంపిణీ

– ఎంపీడీవో సుబ్రహ్మణ్యం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంలో పింఛన్ పంపిణీ మొదటి రోజైన బుధవారం సాయంత్రానికి నాలుగు కోట్ల 72 లక్షల 60 వేల 500 రూపాయలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సిహెచ్. సుబ్ర హ్మణ్యం తెలిపారు. ఈ మండలానికి అక్టోబరు నెలకు సంబంధించి 11,729 వివిధ కేటగిరిల పింఛన్‌దారులకు ఐదు కోట్ల 11 లక్షల 53 వేల రూపాయలు విడుదలయ్యాయన్నారు. మొదటి రోజు 10,867 మందికి పంపిణీ చేయడం ద్వారా 92.65 శాతం అందజేసామ న్నారు. 23 సచివాలయాల పరిధిలో ఉద్యోగులు పింఛను దారుల ఉంటింటికి వెళ్ళి పంపిణీ చేసినట్లు ఎంపిడివో సుబ్రహ్మణ్యం వివరించారు

## ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కొత్తపేట డీఎస్పీ

– ఆలయ మర్యాదలతో డీఎస్పీ మురళీ మోహన్‌కి స్వాగతం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న డిఎస్పీ మురళీ మోహన్ మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని బుధవారం నాడు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ దర్శించుకున్నారు. దసరా పదోవ రోజున శ్రీ మహిషాసుర మర్దినిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన కుటుంబసభ్యుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణ చార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం డిఎస్పీ మురళీ మోహన్ మాట్లాడుతూ అనుకున్న పనుల నెరవేర్చే దేవతగా ఈతకోట శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ప్రసిద్ధి చెందారన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నామన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంగ్రోతు వీరగోవిందరావు, పలువురు గ్రామ పెద్దలు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దర్శనానికి విచ్చేసిన ఆయన్ని స్వాగతం పలికినవారిలో ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటుగా కమిటీ సభ్యులు ఈరి నాగరాజు, జనిపిరెడ్డి రామకృష్ణ (బుల్లికిట్టయ్య), గంగ్రోతు గౌతమ్, మానే అన్నవరం, మోటూరి సత్తిపండు, మట్టా సత్తిబాబు, ప్రజా సేవకుడు, వి.వి.వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గంగ్రోతు దుర్గాసురేష్ తదితరులు ఉన్నారు.




# దివ్యం... శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం



– దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రసాదం వితరణ

– అమ్మవారిని దర్శించుకున్న మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు కుటుంబ సభ్యులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. బుధవారం పదవ రోజు శ్రీ అమ్మవారు శ్రీశ్రీ మహిషాషుర మర్ధినిగా భక్తులకు దర్శనమించ్చారు. ముందుగా అమ్మవార్కి, పార్ధివేశ్వరునికి పంచామృతాభిషేకం, దేవస్థాన వేదపండితులు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలలో భక్తులు పాల్గొన్నారు. మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ మరియు టిడిపి నాయకులు తూతిక రాజు దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రసాదం నైవేద్యంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భవాని భక్తులు, మహిళా భక్తులు, వందలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, పాల్గొన్నారు.

# జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ముమ్మన సత్యనారాయణ మృతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణానికి చెందిన జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ముమ్మన సత్యనారాయణ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. సత్యనారాయణ కుటుంబ సభ్యులను మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, సిపిఎం నాయకులు, పలువురు నాయకులు పరామర్శించారు.



# జీఎస్టీ 2.0 వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలపై ఇంటింటా ప్రచారం చేసిన మంత్రి కందుల దుర్గేష్

**- జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలు, నూతన మార్పులను ప్రజలకు తెలియజేసేలా అవగాహన కార్యక్రమం నిర్వహించిన మంత్రి దుర్గేష్**
**- ప్రధాని మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో సాధారణ, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, దాదాపు ప్రతి కుటుంబానికి రూ. 15, 000 ఆదా అవుతుందని తెలిపిన మంత్రి దుర్గేష్**
**- జీఎస్టీ సంస్కరణల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని లాభాలు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని తద్వారా దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరుగి మార్కెట్లో కొత్త పరిశ్రమల రాకకు, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగడానికి దోహదం చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. జీఎస్టీ 2.0 వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలపై ఇంటింటా ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఇంటింటికి జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లాభాలను తెలుపుతూ ప్రచురించిన కరపత్రాలను కూటమి నాయకులతో కలిసి అందించారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జీఎస్టీ 5 నుండి 18 శాతం మాత్రమే ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రశంసించారు. 18 శాతానికి మించి జీఎస్టీ ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి కుటుంబానికి దాదాపు రూ. 15 వేల రూపాయలు ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజల నిత్యావసర వస్తువుల మీద, టీవీ, సబ్బులు తదితర వస్తువుల మీద జీఎస్టీ గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. సాధారణ ప్రజలకు ప్రత్యక్ష లాభాన్ని పెంచి, వ్యాపారులపై పన్నుల భారాన్ని తగ్గించి, పన్నుల విధానంలో పారదర్శకతను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ప్రత్యేక నిర్ణయంతో మాత్రమే వస్తువుల ధరలు తగ్గుతున్నాయని ప్రజలు గమనించాలన్నారు. జీఎస్టీ సంస్కరణల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని లాభాలు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రజల కోసం అవసరమైన సమయంలో అవసరమైన మార్పులు తీసుకొస్తూ రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుభిక్షమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలను కోరారు. తొలుత తీరుగూడెం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ స్థానికంగా ఉన్న దివంగత ఎన్టీఆర్, డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నమస్కరించారు. అనంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలు విన్నారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాషుర మర్ధిని గా దర్శనం ఇవ్వడం జరిగింది. దశమి నవరాత్రులలో భాగంగా కార్యనిర్వాహణాధికారి రాంబాబురెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థాన సిబ్బంది, గ్రామ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వయోవృద్ధుల హక్కులు, సంరక్షణ, పోషణపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల హక్కులు, రక్షణ, పోషణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ కె.శ్రీరమణి తెలుపుతూ వయోవృద్ధుల హక్కులు, రక్షణ, పోషణ గురించి జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్ పనిచేస్తున్నాయని, వృద్ధులు తమ సమస్యలు, వారి బంధువులు, కొడుకులు, కోడళ్ళ వల్ల వచ్చే సమస్యలను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని, అలాగే నేటి కోడళ్ళందరూ తమ తల్లితండ్రుల మాదిరిగానే తమ అత్తమామలను చూసుకోవాలని, ఆమె సూచించారు. దీనిలో భాగంగా అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పెద్దలను గౌరవించి, మానవతా సంబంధాలు పెంపొందించుకోవాలని, వృద్ధులకు, చేదోడు వాదోడుగా ఉండాలని, వారు సూచించారు. అలాగే ట్రిబ్యునల్ సమక్షంలో వృద్ధులకు, రక్షణ, పోషణ నిమిత్తం కన్సలేషన్ ఆఫీషర్‌తో కలసి సమస్యలు పరిష్కరిండం జరుగుతుందని తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చొరవతో పెద్దాపురంలో వృద్ధాశ్రమం నెలకొల్పడం జరుగుతుందని, రాజా సూరిబాబురాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఏ.వై.శ్రీనివాస్, ఆర్.ఎస్.సుధాకర్, ఎం.భాస్కరరావు, టి.శివాజి, వి.ప్రసాద్, పలువురు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఉత్తమ అత్త కోడళ్ళకు, సంఘ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# జిల్లాలో 22 సీసీఐ దరఖాస్తులు - పది సంస్థలకు మాత్రమే తాత్కాలిక అనుమతులు

**- సృజనాత్మకత కలిగిన బాలలను గుర్తించి ప్రోత్సహించాలి**
**- చదువు పూర్తి చేసుకున్న వారికీ ఉద్యోగ అవకాశాలు కల్పనపై దృష్టి సారించాలి - కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని బాలల సంరక్షణ సంస్థలరిజిస్ట్రేషన్ దరఖాస్తులపై జిల్లా స్థాయి సిఫార్సు కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఇటువంటి హోమ్‌లలో ఉన్న పిల్లలలో సృజనాత్మక శక్తి కలిగిన వారిని గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని చదువు పూర్తిచేసుకున్న పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వికాస్ ఆధ్వర్యంలో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లాలో మొత్తం 22 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 10 సంస్థలకు మాత్రమే తాత్కాలిక అనుమతులు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. వీటిలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని 3, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలోని 7 సీసీఐలు ఉన్నాయని వివరించారు. క్షేత్ర స్థాయిలో చేసిన తనిఖీల్లో, సిబ్బంది లోపం, పరిశుభ్రత లోపం, వసతి గృహాలలో మార్పులు అవసరం, పిల్లలు లేని పరిస్థితులు, మౌలిక సదుపాయాల లోపం వంటి కారణాల వల్ల మిగతా సంస్థలకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లోపాలను సరిదిద్దుకుని మళ్లీ



దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ తనిఖీ ప్రక్రియలో జిల్లా ప్రొబేషన్ అధికారి కన్వీనర్‌గా, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, ఆయా పరిధిలోని ఐసీడీఎస్ అధికారి, ప్రొటెక్షన్ అధికారి, జిల్లా లీగల్ కమ్ ప్రొబేషన్ అధికారి సభ్యులుగా పని చేసినట్లు తెలిపారు. గతంలో 2017 నుంచి 2022 వరకు అనుమతులు మంజూరు చేయబడగా, ప్రస్తుతం మరో ఐదు సంవత్సరాలపాటు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు, చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ పి. సూర్య ప్రభావతి, ఇంచార్జి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్ అనంత్ ప్రతాప్, సబ్ రిజిస్ట్రార్ ఆర్ రాంబాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టి. శ్రీదేవి, ఏడి (డిసబుల్డ్ వెల్ఫేర్) ఏ వై శ్రీనివాస్, జిల్లా ప్రొబేషన్ అధికారి వై చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే శిరీష భాస్కర్



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం శాసన సభ్యులు మిర్యాల శిరీష భాస్కర్ రాజవొమ్మంగి విచ్చేస్తున్నట్లు ఏపీ ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం 9:00 కు ఎమ్మెల్యేకిౖరాబు గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపనకు రావడం జరుగుతుందని ఈ కార్యక్రమానికిప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన నాయకులు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తను తరలి రావలసిందిగా పెద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

# పేదలకు భరోసా కల్పించేలా సామాజిక పింఛన్ల పంపిణీ

**- కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం**
**- జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం లభిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలుకావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. బుధవారం జగ్గంపేట అంబేద్కర్ నగర్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. జగ్గంపేట మండలంలో మొత్తం 11980 ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మండలంలో మొత్తం నియోజకవర్గానికి సంబంధించి దాదాపు రూ. 20 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తుంటే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, నండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, నలమాటి ఆనంద్, పలివెల ఏసు రాజు, సందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా అమ్మవారి బోనాలు ఊరేగింపు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో దుర్గమ్మ అమ్మవారి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. స్థానికరవీంద్ర నగర్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం నుండి మహిళలు అమ్మవారి ప్రతి రూపాలైన బోనాలను ఎత్తుకొని గ్రామపుర వీధుల్లో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా కొనసాగారు.గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో పండూరి రాముడు, పండూరి బుజ్జిల ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల పండగ సందర్భంగా పండూరి రాముడు ఆధ్వర్యంలో మహిళలు సర్పంచ్ రమణి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమణి మాట్లాడుతూబోనాల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అమ్మ వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆమె కోరడం జరిగింది.